పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలి

కామారెడ్డి రూరల్, ఆగస్టు 3 : కామారెడ్డి జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు సూచించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయా మండలాల తహసీల్దార్లకు కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ జిల్లా పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి ఆర్డీవోలు రంగనాథ చారి, రాథోడ్ రమేశ్, ప్రభాకర్ అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలి

ఎస్పీ సింధూశర్మ

మాట్లాడుతున్న ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి రూరల్, ఆగస్టు 3 : కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం ఎస్పీ సింధూ శర్మ నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను డీఎస్పీ, సీఐ, ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, పేకాట తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నరసింహ రెడ్డి, డీఎస్పీలు నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, శ్రీనివాసులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జార్జ్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మురళి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

బాన్సువాడ టౌన్, ఆగస్టు 3 : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హైదరాబాద్ హెచ్‌సీఎల్ టెక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నోడల్ అధికారి షేక్ సలాం మాట్లాడుతూ.. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు హైదరాబాద్‌లో కంపెనీల చుట్టూ తిరగకుండా బాన్సువాడలో నిర్వహించిన జాబ్‌మేళాలో ఉద్యోగం రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగం పొందిన వారికి హెచ్‌సీఎల్ టెక్ ప్రతినిధి రాజేశ్ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అసాద్ ఫారూఖ్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శివకుమార్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్‌లో తల్లిపాల వారోత్సవాలు

నస్రుల్లాబాద్, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాణి మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. మండల ప్రత్యేకాధికారి దయానంద్, ఎంపీవో సూర్యకాంత్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై లైంగికదాడికి యత్నం

బాన్సువాడ రూరల్, ఆగస్టు 3 : బాన్సువాడ మండలంలోని బోర్గం రోడ్డులో శనివారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన తొమ్మిదేండ్ల బాలికపై యువకుడు లైంగికదాడికి యత్నించాడు. బాలికకు మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగికదాడి చేసేందుకు యత్నించగా, అటువైపుగా వెళ్తున్న యువకులు గమనించి యువకుడిని నిలదీశారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

భిక్కనూరు, ఆగస్టు 3 : మండలంలోని తిప్పాపూర్‌లో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో 'మేము మీ కోసం' ఫౌండేషన్ ఆధ్వర్యంలో పప్పుల శ్రీకాంత్ సహకారంతో శనివారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నరేశ్, రాము, లక్ష్మణ్, మహేశ్‌యాదవ్, రజనీకాంత్, ప్రభు కిరణ్ పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం' విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

లింగంపేటలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రాజు

ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న ఎంఈవో వెంకటేశం

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

ఎల్లారెడ్డి/ లింగంపేట/ గాంధారి/నాగిరెడ్డిపేట/బీబీపేట్/నస్రుల్లాబాద్/కామారెడ్డి రూరల్/మాచారెడ్డి/బాన్సువాడ, ఆగస్టు 3: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. జిల్లాలోని ఆయా మండల కేంద్రాల్లో శనివారం 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు సూచనలు చేశారు. ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో నాయకులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 'పచ్చదనం - పరిశుభ్రత'పై ర్యాలీలు తీయాలన్నారు. వీధులు శుభ్రం చేయడం, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తాగునీటిని క్లోరినేషన్ చేయడంతోపాటు నీటి కుళాయిల వద్ద నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. డ్రైడే ఫ్రైడే సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి మహిళా సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సురేందర్, డీపీవో శ్రీనివాస్, అదనపు డీఆర్డీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. లింగంపేటలోని సెర్ప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డీఈవో, మండల ప్రత్యేకాధికారి రాజు, ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్, ఎంపీడీవో నరేశ్, ఎంపీవో మలహరి, ఆయా గ్రామాల పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంఈవో వెంకటేశం, ఎంపీడీవో లక్ష్మి, ఎంపీవో ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. గాంధారిలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి బావయ్య 'స్వచ్ఛదనం - పచ్చదనం'లో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల ప్రత్యేకాధికారి వీరాస్వామి, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రభాకర్, ఏవో విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు. బీబీపేట్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ప్రత్యేకాధికారులు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, వీవోలు, ఐసీడీఎస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్, బీర్కూర్ మండల కేంద్రాల్లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపీపీ రఘు, తహసీల్దార్ లత, మండల ప్రత్యేకాధికారి దయానంద్, సూపరింటెండెంట్ భానుప్రకాశ్, ఎంపీవోలు సూర్యకాంత్, మహబూబ్, గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు. దోమకొండని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశం లో మండల ప్రత్యేకాధికారిణి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. బాన్సువాడలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు, సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

వాక్‌ఫర్ ఇన్నోవేషన్

కామారెడ్డి రూరల్, ఆగస్టు 3: ఇంటింటా ఇన్నోవేటర్-2024లో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం వాక్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజాంసాగర్ చౌరస్తా వద్ద కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రతి ఒక్క ఆవిష్కర్త ఇంటింటా ఇన్నోవేటర్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అద్భుతమైన ఆలోచనలు, స్థానిక సమస్యల పరిష్కారానికి అడ్డుకట్టవేసేలా ఆవిష్కరణలు రూపొందించాలని పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి ఈ నెల 15న అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఔత్సాహిక ఆవిష్కర్తలకు సమగ్ర మద్దతు అందించేందుకు రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ సిద్ధంగా ఉన్నదని అన్నారు. ప్రతిభావంతులను గుర్తించేందుకు, గ్రామీణ స్థాయిలో ఆవిష్కరణల స్ఫూర్తిని రేకెత్తించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగనాథ్, డీపీవో శ్రీనివాస్‌రావు, డీఈవో రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై కృతజ్ఞతలు

బాన్సువాడ టౌన్, ఆగస్టు 3 : బాన్సువాడ మున్సిపాలిటీ అభివృద్ధికి అమృత్ పథకం కింద పట్టణ ప్రజల తాగునీటి సౌకర్యార్థం రూ.52 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినందుకుగాను బాన్సువాడ బీజేపీ నాయకులు కృతజ్ఞతలను తెలిపారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని విద్యార్థుల ధర్నా

భిక్కనూరు, ఆగస్టు 3 : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని సౌత్ క్యాంపస్ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సౌత్ క్యాంపస్ బీటీఎస్ చౌరస్తా వద్ద ధర్నా చేశారు. సౌత్ క్యాంపస్‌కు చెందిన ప్రీతం అనే విద్యార్థి శుక్రవారం కామారెడ్డిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, ఆటో డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.

బీటీఎస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేత

కామారెడ్డి రూరల్, ఆగస్టు 3 : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను శనివారం నూతన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బాన్సువాడ రూరల్, ఆగస్టు 3 : బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎంపీటీసీ జెట్టి హన్మాండ్లు స్థానిక నాయకులతో కలిసి శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన యమ సాయికిరణ్‌కు రూ.20వేలు, కోటారి రాజమణికి రూ.21వేలు, బీర్కూర్ బాలయ్యకు రూ.18వేల చెక్కును అందజేశారు. నాయకులు దిల్ రాజు, వసంత్‌రావు, కమలాకర్ ఉన్నారు.

జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

నస్రుల్లాబాద్, ఆగస్టు 3 : బీర్కూర్‌కు చెందిన చాకలి సాయిలు(52) శనివారం గ్రామ శివారులోని భజన్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఎవరూ లేక పోవడంతో ఒంటరి తనాన్ని భరించలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

భిక్కనూరు, ఆగస్టు 3 : మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ మండలాధ్యక్షుడు రమేశ్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డికి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి, ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్, శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాకేశ్, అజయ్, భాను, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ పోటీ

బాన్సువాడ, ఆగస్టు 3 : త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తి స్థాయిలో పోటీ చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మదన్‌లాల్ జాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎన్నికలకు ఆప్ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

యువకుడి రక్తదానం

కామారెడ్డి రూరల్, ఆగస్టు 3 : కామారెడ్డి జిల్లాలో సురేశ్ అనే యువకుడు రక్తదానం చేశాడు. మైత్రి దవాఖానలో చికిత్స పొందుతున్న మహిళలకు అత్యవసరంగా రక్తం అవసరం ఉండడంతో రక్తదానం చేసినందుకు పలువురు ప్రశంసిస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా రక్తదాతల సేవా సమితి ప్రతినిధులు కృష్ణాకరరావు, వడ్ల సురేశ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలి

మాచారెడ్డి, ఆగస్టు 3: దోమకొండలో విద్యుత్ శాఖ అధికారులు రైతుల పొలాలకు శనివారం వెళ్లి విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యుత్ తీగలను సిబ్బంది తప్ప మిగతా వారు ముట్టుకోవద్దని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏడీఈ కిరణ్ చైతన్య, ఏఈ ప్రదీప్‌కుమార్, సబ్ ఇంజినీర్ నవీన్, ఫోర్‌మన్ గోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

నర్సరీల్లో మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వహించినందుకు..

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 3: నర్సరీల్లో మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వహించిన ఆరుగురు పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి శనివారం షోకాజ్ నోటీసులు జారీచేశారు. మొక్కల పెంపకంలో అలసత్వంపై నమస్తే తెలంగాణ దినపత్రికలో జూలై 29న 'నర్సరీల్లో కానరాని మొక్కలు' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించారు. మండలంలోని చిన్న దేవీసింగ్ తండా, లింగంపల్లి, అంజని, విఠల్‌వాడి, పెద్ద దేవీసింగ్ తండా, కాటేపల్లి గ్రామ పంచాయతీల కార్యదర్శులకు షోకాజ్ నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం - 2018ప్రకారం నర్సరీల నిర్వహణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే అన్నారు. నర్సరీల నిర్వహణలో అశ్రద్ధ వహిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీవో సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

షోకాజ్ నోటీసు అందజేస్తున్న ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి

గండివేట్ - సీతాయిపల్లి రోడ్డుపై కల్వర్టుకు మరమ్మతు చేస్తున్న కార్మికులు

కూలిన కల్వర్టుకు మరమ్మతులు

గాంధారి, ఆగస్టు 3: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని గండివేట్ - సీతాయిపల్లి గ్రామాలకు వెళ్లే రహదారిపై ఉన్న కల్వర్టు కూలిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయమై జూలై 30న నమస్తే తెలంగాణ దినపత్రికలో 'ప్రమాదకరంగా గండివేట్ - సీతాయిపల్లి రోడ్డు' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఆర్ అండ్‌బీ అధికారులు కూలిన కల్వర్టు స్థానంలో పైపులను ఏర్పాటుచేసి ప్రయాణం సులువుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. 'నమస్తే తెలంగాణ' చొరవతో సమస్య పరిష్కారమైందని ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తూ.. కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ

వృద్ధుడు మృతి

లింగంపేట, ఆగస్టు 3: మండలంలోని శెట్పల్లి గ్రామానికి చెందిన వడ్ల శంకరయ్య (58) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి శనివారం తెలిపారు. ఎనిమిదేండ్ల క్రితం శంకరయ్య భార్య పాముకాటుతో మృతిచెందింది. అప్పటి నుంచి ఆయన మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎలుకల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని కుమారుడు అరవింద్ ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించాడు. పరిస్థితి విషమించగా.. శనివారం ఉదయం కామారెడ్డి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుమారుడు అరవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ర్యాంప్ ఏర్పాటు

ఎల్లారెడ్డి, ఆగస్టు 3: పట్టణంలోని ఏడో వార్డులో రెండు కాలనీల ప్రజలకు అనుకూలంగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్ శనివారం ర్యాంప్ ఏర్పాటు చేయించారు. కాలనీవాసులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో తన సొంత ఖర్చుతో దానిని ఏర్పాటు చేశారు. పోచయ్య, భూమయ్య, రమేశ్, సిద్దూగౌడ్, సాయి రాకేశ్, కిష్టయ్య, తిరుపతి పాల్గొన్నారు.

గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి నియామకం

లింగంపేట, ఆగస్టు 3: మండలంలోని ముంబాజీపేట తండాకు చెందిన నరేశ్ నాయక్ బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఏబీవీపీలో సుదీర్ఘ కాలం పనిచేసిన ఆయనకు బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ మండల నాయకులు, జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మద్నూర్ ఎస్సైగా విజయ్ కొండ

ఆంజనేయులు

మద్నూర్/మాచారెడ్డి, ఆగస్టు 3: మద్నూర్ ఎస్సైగా విజయ్‌కొండ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన శ్రీకాంత్ సిరిసిల్ల జిల్లాకు బదిలీ అయ్యారు. రామారెడ్డిలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న విజయ్ కొండను మద్నూర్‌కు బదిలీ చేయగా.. ఆయన బాధ్యతలను స్వీకరించారు. దోమకొండ ఎస్సైగా ఆంజనేయులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సైగా పనిచేసి దోమకొండ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. దోమకొండలో పని చేసిన ఎస్సై గణేశ్ ముస్తాబాద్ పీఎస్‌కి బదిలీపై వెళ్లారు.

చిన్నారులకు అన్నప్రాసన

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 3: ఎల్లారెడ్డిలోని నీలకంఠేశ్వరాలయం వద్ద ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ.. ముర్రుపాల ప్రయోజనాలను వివరించారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నీలారాణి, రామలక్ష్మి, పద్మ, సావిత్రి, అజ్మల్‌నాజ్నిన్, లలిత, నుస్రత్, శోభ, రాజమణి, భూలక్ష్మి, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తే జరిమానా

బోర్డును ఏర్పాటుచేస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 3: రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తే జరిమానా తప్పదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎస్సై మహేశ్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిలోని నిజాంసాగర్ రోడ్‌లో మూలమలుపు వద్ద 'రాంగ్‌రూట్‌లో ప్రయాణించవద్దు' అంటూ సూచిక బోర్డును హెడ్‌కానిస్టేబుల్ అంజయ్య ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేశారు. ఎల్లారెడ్డి పట్టణం నుంచి హౌసింగ్ బోర్డు, గూడెం, కళ్యాణి గ్రామాల వైపు ప్రయాణించేవారు నిజాంసాగర్ రోడ్ మూలమలుపు వద్ద రాంగ్‌రూట్‌లో వెళ్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఎవరు కూడా రాంగ్‌రూట్‌లో ప్రయాణించవద్దని సూచించారు. ఆయనతోపాటు హోంగార్డ్ వీరప్రసాద్ ఉన్నారు.



పీఆర్టీయూ మండల నూతన కార్యవర్గ సభ్యులతో ఉపాధ్యాయులు

ఏకగ్రీవంగా పీఆర్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 3: పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కుషాల్, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా జగదీశ్, కార్యదర్శిగా కిశోర్, అసోసియేట్ అధ్యక్షుడిగా యాదవ్, ఉపాధ్యక్షురాలిగా రజని, కార్యదర్శిగా సుందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

ప్లాట్స్ అమ్మబడును

★నిజామాబాద్ మారుతినగర్ వెనుక, న్యూ హౌసింగ్ బోర్డ్ ఎదురుగా, లే అవుట్ ఈస్ట్ ఫేస్ 312 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 306 గజాల గల 2 ప్లాట్లు అమ్మబడును. సెల్: 94937 11066

NTZ-340178

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.

NT-325779-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే. ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే. "పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే. GST వర్తించును

PUBLIC HEALTH CHEMICALS
టెమ్ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

డీఎల్పీవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

బిచ్కుంద, ఆగస్టు 3: పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ గ్రామ పంచాయతీ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో డీఎల్పీవో నాగరాజుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సురేశ్‌గొండ మాట్లాడుతూ.. పెండింగ్ వేతనాలు చెల్లించాలని,